TIMES OF VARTHA (12-03-24)F_times of varha main (13-2).qxd 3/12/2024 6:15 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 12 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 247 | పేజీలు 08 | వెల : 6/-

సీఎం హోదాలో యాదగిరిగుట్టకు తొలిసారి పర్యటన

స్వామివారి తొలిపూజలో సతీసమేతంగా పాల్గొన్న సీఎం..

స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

సోమవారం నారసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సతీమణి గీతారెడ్డితో కలసి తొలిపూజలో పాల్గొన్నారు. తొలుత తూర్పు త్రితల రాజగోపురం వద్ద సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దీపజ్యోతి వద్ద సీఎం జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీస్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సతీ సమేతంగా ఆయన సమర్పించారు. అనంతరం ఆయన ముఖ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. సీఎం వెంట పూజల్లో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెలు తదితరులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు విచ్చేసిన సీఎం.. భద్రాచలం వెళ్లారు.

స్వర్ణ తాపడం పూర్తి చేయించండి : యాదగిరిగుట్టకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానాలయ దివ్య విమాన గోపురానికి స్వర్ణ తాపడం పనులు పూర్తి చేయించాలని ఆలయ ఈవో రామకృష్ణారావు తో కోరారు. కొంత బంగారంతో ధ్వజస్తంభం బంగారు తాపడం చేయించామని ఈఓ ముఖ్యమంత్రితో తెలిపారు.

నారసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం : యాదగిరిగుట్ట ఆలయంలో బ్రహ్మోత్సవాలు సోమ వారం పంచరాత్ర ఆగమం శాస్త్రం ప్రకారం ప్రారంభమయ్యాయి. తొలిరోజున ఉదయం నిత్యారాధనల అనంతరం శ్రీవిష్వక్సేన ఆరాధనతో ఉత్సవాలను ఆలయ అర్చకులు మొదలుపెట్టారు. స్వస్తి వచనం, రక్షాబంధన కార్యక్రమాలతో పాటు, పారాయణలు నిర్వహించారు.

ప్రొటోకాల్ వివాదం : సీఎం పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ వివాదం తలెత్తింది. దేవస్థానం అధికారులు సీఎంకు ఆశీర్వచనం ఇచ్చే సమయంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు.. మంత్రులకు వేసిన పీటల కంటే చిన్నపీట వేయడం వివాదాస్పదమైంది. అదేవిధంగా మంత్రివర్యులు కొండ సురేఖ కూడా ముఖ్యమంత్రి సతీమణి గీతా రెడ్డి పక్కన చిన్న పీట వేసి కూర్చోబెట్టడం వివాదాస్పదమైంది. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ముఖ్యమంత్రితో సమానమైన ఎత్తు పీటలపై కూర్చున్నారు. దేవాదాయ మంత్రి కొండా సురేఖను ఆశీర్వచనం ఇస్తున్న అర్చకుల వెనుక కూర్చోబెట్టారు. దీనిపై ఆలయ ఈవో రామకృష్ణారావు స్పందిస్తూ, సీఎంతో పాటు మంత్రులందరికు పీటలు

వేశామని, ఇందులో ప్రొటోకాల్ వివాదమేమీ లేదన్నారు..

యాదగిరిగుట్టలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉపముఖ్యమంత్రి భట్టి వివాదం

వర్గ విభేదాలు స్పష్టంగా కనిపించాయని నెజిటిజన్ల కామెంట్స్.

యాదగిరిగుట్టలో సోమవారం బ్రహ్మోత్సవాల తొలిపూజ కార్యక్రమం సందర్భంగా ఆలయ అధికారులు ఏర్పాటుచేసిన కుర్చీలు పీటల అభిమానం చిలికి చిలికి వానగా మారింది. సాక్షాత్తు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, దళిత బిడ్డ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని రాష్ట్ర నేటిజెన్లు చేస్తున్న విమర్శలు వెల్లువెత్తాయి. సోమవారం యాదగిరిగిగుట్ట బ్రహ్మోత్సవాల తొలిపూజలో సిఎం రేవంత్‌రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులకు, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఆలయ గర్భగుడిలో ఆశీర్వచన పూజల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎత్తైన కుర్చీపై వారు కూర్చోగా, చిన్నపీటలపై డిప్యూటీ సిఎం భ ట్టి విక్రమార్క, మహిళా మంత్రి కొండా సురేఖ నేలపై చిన్న పీటపై కూర్చో పెట్టారని. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రికి, మహిళా మంత్రికి దేవుడి సాక్షిగా అవమానం జరిగిందంటూ బిఆర్ఎస్ నేతలు,

మిగతా 8లో..

16, 18, 19 తేదీల్లో

మోదీ ఎన్నికల ప్రచారం!

జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలో బహిరంగ సభలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఈ నెల 16, 18, 19 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలోని వివిధ చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్టు బీజేపీ వర్గాల సమాచారం. ఈ నెల 15 నుంచి 19 దాకా దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మోదీ సమయం కేటాయించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ మూడు తేదీల్లో మూడుచోట్ల పార్టీపరంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభల్లో ఆయన ప్రసంగిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. మోదీ పర్యటన సందర్భంగా జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలలో సభల నిర్వహణకు రాష్ట్ర పార్టీ సన్నాహా లు ప్రారంభిస్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటనకు సంబంధించిన వివరాలను సోమవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు చింతల రామచంద్రారెడ్డి, డా.ఎస్.ప్రకాశ్‌రెడ్డి తెలియజేశారు. ఒక్కో చోట నిర్వహించే బహిరంగసభలో రెండు, మూడు లోక్‌సభ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జగిత్యాల సభలో నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ స్థానాలు, నాగర్‌కర్నూల్ బహిరంగ సభలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మల్కాజిగిరి సభలో భువనగిరి, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలు కవరయ్యేలా కార్యక్రమాన్ని నాయకులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

నేను గేట్లు తెరిస్తే..

బీఆర్ఎస్ ఉండదు

- సీఎం రేవంత్‌రెడ్డి
- మామాఅల్లుడు, తండ్రీకొడుకులే మిగులుతారు
- మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం
- మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు
- 6 గ్యారంటీల్లో ఇప్పుడు ఐదో హామీ అమలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్, బీజేపీ కలసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్ర చేస్తున్నాయని.. ఆ కుటిల ప్రయత్నాలను తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమకు టచ్‌లోకి వస్తున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాను ఒక్కసారి గేట్లు ఎత్తానంటే బీఆర్ఎస్‌లో తండ్రీకొడుకులు, మామా అల్లుడు తప్ప ఎవరూ మిగలరని వ్యాఖ్యానించారు. ఎక్కడ గుచ్చితే ఎక్కడ దిగుతుందో కూడా తెలుసని, తమతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కాంగ్రెస్ నిర్వహించిన ప్రజాదీవెన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహబూబాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. "పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని బీజేపీ నేత లక్ష్మణ్ ఎలా అంటారు? కేవలం ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుంది? బీఆర్ఎస్, బీజేపీ కలసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూలదోయాలని ప్రయత్నిస్తున్నాయి. వారి కుటిల ప్రయత్నాలను తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాకు టచ్‌లోకి వచ్చారు. తాము ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అప్పటి సీఎం కేసీఆర్‌ను కలవడం వీలుకాకపోయేదని.. మీరు సామాన్యులను కలుస్తూ ప్రజాపాలన తెచ్చారని నాకు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోకుండా తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాకు హామీ ఇచ్చారు. ఇప్పటికే భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాకు మద్దతుగా నిలుస్తూ ఈ సభకు వచ్చారు. నేను ఒక్కసారి గేట్లు ఎత్తానంటే బీఆర్ఎస్‌లో తండ్రీకొడుకులు, మామా అల్లుడు తప్ప ఎవరూ మిగలరు. మాతో అనవసరంగా గోక్కోవద్దు, గోక్కున్నోళ్లు ఎవరూ బాగుపడలేదు.



కుమ్మక్కు రాజకీయాలు..

బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ నాలుగు స్థానాలు, బీజేపీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినా.. అందులో ఒక పార్టీ అభ్యర్థిని ప్రకటించిన స్థానంలో ఇంకో పార్టీ ప్రకటించలేదు. ఆయా అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేసుకునేలా రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. సీఎం కేసీఆర్ సొంత జిల్లా మెదక్‌తోపాటు కవిత పోటీచేసిన నిజామాబాద్, కీలకమైన సికింద్రాబాద్ వంటి స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఇంకా ఎందుకు ప్రకటించలేదో చెప్పాలి. మోదీ, కేడీ కలసి కాంగ్రెస్‌ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడుందని ప్రశ్నించిన వారు.. ఇప్పుడు ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ కార్యకర్తల కేరింతలు వింటే గుండె ఆగి చస్తారు.

అదే పనిగా విమర్శలు

ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుంటే.. అవేమీ చూడకుండా మా ప్రభుత్వంపై కేటీఆర్ సిగ్గు లేకుండా విమర్శలు చేస్తున్నారు. ఉట్టి మీద పాల కోసం పిల్లి శాపాలు పెడితే ఉట్టి తెగదన్నట్టు.. అధికారం మీద యావతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద కేటీఆర్ అదే పనిగా విమర్శలు చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన రెండో రోజునే రెండు హామీలు అమలు చేశాం. ఇప్పుడు భద్రాచలం సీతారాముల సాక్షిగా ఐదో హామీని అమలు చేస్తున్నాం.

భద్రాచలంలో ప్రారంభించాం..

తూర్పునే సూర్యుడు ఉదయిస్తాడు.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

నార్సింగి ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన నార్సింగి ఓఆర్ఆర్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం%శా%మియాపూర్‌కు చెందిన మహ్మద్ యూసుఫ్(55) క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా సోమవారం ఉదయం కారు నంబర్ టిఎస్ 07 యూసి 5744లో ప్యాసింజర్ అనిల్ అనే వ్యక్తిని తీసుకుని గచ్చిబౌలి నుంచి శంషాబాద్‌కు వెళ్తున్నాడు. ప్రయాణికుడిని తీసుకుని నార్సింగి పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఉదయం 6.30 గంటలకు ఎదురుగా వస్తున్న బొలేరో కారు వచ్చి ఢీకొట్టడంతో మహ్మద్ యూసుఫ్, అనిల్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

రైతు ఇన్సూరెన్స్ పాలసీకి పంచినామా

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలోని నేరడలో కొద్దిరోజుల క్రిందట గ్రామానికి చెందిన పెరిక రవి అనారోగ్యకారంతో మృతి చెందినారు . మండల ఏఈఓ గోపి పెరిక రవి పేరుపైన ఉన్న రైతు ఇన్సూరెన్స్ పాలసీకి సంబంధించి నామిని పెరిక సంతోషంతో సంతకాలు తీసుకొని గ్రామ పెద్దలు దూసరి నేతాజీ ,దూసరి గోపి ,పెరిక గోవిందు ,పెరిక ప్రభాకర్ ,గోగుల ఆది ,కటిరాల మహేష్, గోగుల వెంకట్రారావు, బత్తుల రాధాకృష్ణ సమక్షంలో పంచినామా నిర్వహించినారు.

రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతిల ప్రధానం

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మం నేరడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రల స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గెలుపొందిన కబడ్డీ టీమ్లకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి 45 వేలు ఖమ్మం అకాడమీ రెండవ బహుమతి ,గుంటూరు జిల్లా సత్తెనపల్లి 35 వేలు, మూడో బహుమతి కృష్ణా టీంకు 25 వేలు ,నాలుగో బహుమతి కొత్తగూడెం 20 వేలు ,ఐదో బహుమతి, గంగుల నాచారం 15వేలు, ఆరో బహుమతి కొత్తగూడెం బి 10వేలు, ఏడవ బహుమతి ఖమ్మం బి 8వేలు, ఎనిమిదవ బహుమతి కల్లూరు 6 వేలు, తొమ్మిదవ బహుమతి కోమట్ల గూడెం 5వేలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఏపూరిరవీంద్రబాబు, ఖమ్మంమార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, నేతాజీయూత్ అధ్యక్షులు దూసరి నేతాజీ ,ఏసు ,మజీద్, రవి ,దస్తగిరి ప్రభాకర్ ,ఆది ,బాబి పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడుని కలసిన నామ నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

తన చిన్న కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని హైదరాబాద్ లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలసి వివాహ ఆహ్వాన పత్రిక ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, కుమారుడు నామ భవ్య తేజలు అందించారు.

అందరినోట అదే మాట...

జిల్లా వ్యాప్తంగా అదే చర్చ...

సామాన్య కార్యకర్త గుండె చప్పుడు మల్లు నందిని

మల్లు నందినికి ఎంపీ సీటు కేటాయించాలి

సాయిబాబా మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ కే బడే, డేగల వేలాద్రి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

అమ్మ ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినికి ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సీటు కేటాయించాలని కోరుతూ మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం వద్ద బోనకల్ మండలం ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ బడే, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ డేగల వేలాద్రి లు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

అమ్మ అంటే నేనున్నానంటూ అనునిత్యం పేద ప్రజల పక్షాన నిలుస్తూ వారికి ఏ కష్టం వచ్చినా చేదోడువాదోడుగా ఉంటూ అమ్మ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పదేళ్లపాటు పార్టీ అధికారంలో లేకపోయినా నమ్మిన

కార్యకర్తల కోసం అహర్నిశలు అందుబాటులో ఉంటూ మధిర నియోజకవర్గం తో పాటు ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని విజయం తీరం నడిపేందుకు శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.జిల్లాలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తో ఆమెకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలిసిన వ్యక్తిగా,జిల్లాకి ఏం కావాలో సాధించగల నైపుణ్యం అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లూరు నందిని విక్రమార్కకి ఉందనీ అలాంటి అమ్మకి అధిష్టానం సీటు కేటాయించి ఖమ్మం జిల్లాని ప్రగతి పథంలో నడిపేందుకు అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సోమవారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అధ్యక్షతన రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో తీసుకోవలసిన చర్యలు ఎన్నికల విభాగాల, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఆదాయ, ఖర్చుల వివరాలు, సిట్టింగ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, తదితర విభాగాలు భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు పక్కాగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును జిల్లాలో అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు డొమెస్టిక్, వైలెన్స్, వివిధ రాజకీయ పార్టీల ప్రకటనల ముందస్తు అనుమతులు, బహిరంగ సభలు, సమావేశాలు, ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎలాంటి ఆలస్యం లేకుండా స్పష్టమైన సమాచారం నివేదికలు

రోజువారీగా సమర్పించాలన్నారు. రోజువారి ఖర్చుల నివేదిక వివరాలు ఎక్స్పెండిచర్ అధికారులు పక్కాగా రికార్డ్స్ ని నిర్వహించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, డిప్యూటీ సీఈఓ నర్మదా, సురేష్ డిసిఓ, ఎలక్షన్ సూపర్డెంట్, ఈడిఎం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ చిన్న గూడూరు మండల అధ్యక్షుడు పార్టీకి రాజీనామా

ఈటల రాజేందర్ అభిమానిగా పార్టీలో చేరా.

పార్టీలో నాకు సముచిత స్థానం కల్పించిన హుస్సేన్ నాయక్, రాంచందర్ రావు లకి రుణపడి ఉంటా.

ఇన్ని రోజులు నాకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

బోయిని యకన్న ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా బిజెపి చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బోయిని యకన్న ముదిరాజ్ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా లేఖను మానుకోట జిల్లా అధ్యక్షునికి పంపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మారుతున్న రాజకీయ పరిస్థితులదృష్ట పార్టీ కి రాజీనామా చేస్తున్నానని అన్నారు. బిజెపి పార్టీ లో నాకు మండల అధ్యక్ష పదవి రావడానికి కారణమైన జాతీయ ఎస్టీ కమిషనర్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్, మాజీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతుడిగా ఉంటానని అన్నారు. ఈటెల అభిమానిగా పార్టీలో చేరాను అని చెప్పుకొచ్చారు. ఇన్ని రోజులు నా అధ్యక్ష పదవికి సహకరించి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న మండల నాయకులకు, కార్యకర్తలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణ అతి త్వరలో ప్రకటిస్తానన్నారు.

నీటి ఎద్దడిని నివారించండి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండలంలోని అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామపంచాయతీలలో నీటి ఎద్దడిని నివారించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ కే చంద్రశేఖర్, ఎంపీఓ బీరయ్య లకు అర్జీ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండలంలోని అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ ఇంటింటి నల్ల కనెక్షన్ నీరు చాలా కాలంగా రావడంలేదని వివరించారు., ఈ ప్రాంత ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే మిషన్ భగీరథ పైపులైన్ లకు మరమ్మతులు చేసి, ప్రజలకు త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగుంట రాజయ్య కార్తీక్, శేఖర్, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మండలంలోని వెంకటాపూర్, మామిడిగట్టు గ్రామాలలో పలు అభివృద్ధి పనులను సోమవారం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మండల నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అదేవిధంగా మామిడిగట్టు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పలు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి వేల్పుల రవి, ఎంపీపీ గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్, వెంకటాపూర్ ఎంపిటిసి శీలం సూరమ్మ, మండల పంచాయతీ అధికారి బి బీరయ్య, ఆయా పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మండలంలోని బొక్కల గుట్ట గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను సోమవారం మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ కూలీలకు తగు సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని నర్సరీని సందర్శించి, ఎండలు నుండి మొక్కల సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు మార్గదర్శకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

ప్రజా పోరాటాలకే నిలయం జాజిరెడ్డిగూడెం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి
- అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

జాజిరెడ్డిగూడెం ప్రజా పోరాటాలకే నిలయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.సోమవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో అమరవీరుల స్మారక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో జాజిరెడ్డిగూడెం గ్రామం నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. నాటి పోరాటంలో దొరలు భూస్వాములు రజాకారుల దాడులకు వ్యతిరేకంగా ఈ గ్రామంలో ప్రజలు నిర్వహించిన మహత్తర పోరాటం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్నారు.సాయుధ రైతాంగ పోరాటంలో ఈ గ్రామంలో అనేకమంది అమరులయ్యారని అమరవీరుల ఆశయాన్ని కొనసాగించే క్రమంలో గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేసుకొని పార్టీ ఆఫీసు కేంద్రంగా ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. పార్టీ కార్యాలయ నిర్మాణానికి ప్రజలందరూ విరివిగా విరాళాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్,జాజిరెడ్డిగూడెం గ్రామ కార్యదర్శి చిన్నబోయిన వీరయ్య,శివ,వెంకన్న, కొమ్ము విజయకుమార్,దేవరకొండ బాలయ్య,శిగ పిచ్చయ్య,శ్రీను,వి సైదయ్య,సరోజ,రవి,శిగ రవి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు నర్సింగ కృష్ణమూర్తి, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,నర్సింగ శ్రీనివాస్ గౌడ్,బింగి కృష్ణమూర్తి, దాసరి సోమయ్య,శిగ నసీర్ గౌడ్,గుడిపల్లి సోమిరెడ్డి, కోటమర్తి మల్లయ్య,వడకాల బయన్న,పోలెబోయిన పెద్ద లింగయ్య,కీర్తి వెంకటేశ్వర్లు,కూర శంకర్, బోయపల్లి వీరసోములు, యాగనందం, బొబ్బలి లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

నేర ప్రవృత్తిని విడనాడాలి

మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసు నిఘాలో ఉన్నాయని, చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని, ఇప్పటికైనా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు తమ నేర ప్రవృత్తిని విడనాడాలని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి సూచించారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన రౌడీ, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ, సస్పెక్ట్ షీటర్ల నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులను, నేర ప్రవృత్తి వైపు తిప్పడానికి ప్రేరేపించిన పరిస్థితిలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఫోరెన్సిక్ మాడ్యూల్స్, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతుల పురోగతితో నేరస్తులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమని తెలిపారు. నేరస్తులు ఏ నేరం చేసిన పోలీసులు ట్రాక్ చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. నేరస్తులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచన విధానం మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మొండిగా తమ పాత పద్ధతులు వదులుకోని వారి మీద అదే విధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడియాక్ట్) నమోదు చేయడానికి సైతం వెనకాడబోమన్నారు. నేరం చేసే ముందు రౌడీ, సస్పెక్ట్ షీటర్లు వారి భవిష్యత్తు, వారి కుటుంబాల గురించి ఆలోచించాలని సూచించారు. మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సామాజిక అభివృద్ధికి దోహదపడినట్లయితే వారి షీట్లు తొలగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్ షీటర్లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్, ఏఎస్సై మల్లేశం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డీలేని రుణాన్ని అందిస్తున్న సీఎం రేవంత్

తెలంగాణ మహిళ శక్తి పథకం మహిళల సంఘాలకు ఒక వరం

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

మహిళ స్వయం సహాయక సంఘాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళ శక్తి పథకానికి శ్రీకారం చుట్టనుంది. రేపు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో సీఎం రేవంత్ రెడ్డి దీని ప్రారంభిస్తారు.స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పథకాన్ని పున ప్రారంభిస్తారు. సంఘాలకు కోటి వరకు రుణం ఒక్కొక్క సభ్యురాలికి ఐదు లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించనుంది. ఎవరైనా మరణిస్తే ఆ రుణాన్ని ఈ ప్రభుత్వం మాఫీ చేయనుంది.

కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

పెరిగిన ధరలకు అనుగుణంగా సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల,క్లీనర్ల వేతనాలు పెంచాలని సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌల్ లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఏఐటీయూసి కార్యాలయంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,సింగరేణి బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాలలో పనిచేస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల వేతనాలు డ్రైవర్లకు 32వేలు, క్లీనర్లకు 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా చాలీచాలిన వేతనాలు పొందుతూ, సింగరేణి అభివృద్ధి చెందడంలోనూ, సంస్థకు లాభాలు రావడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సింగరేణి బొగ్గును రవాణా చేస్తూ, సింగరేణికి పరోక్షంగా సేవ చేస్తున్నారన్నారు. కానీ వారికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన వారు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ప్రతినెల 10వ తేదీ లోపు బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించాలని,ఈపిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 20లక్ష రూపాయల భీమా కల్పించాలని, 8గంటల పని విధానం అమలు చేయాలని, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి క్యాంటీన్ సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొబ్బెర రవి, జనార్ధన్, ఎస్కె షంషీర్, కిరణ్ కుమార్, మద్ది రెడ్డి, తిరుపతి, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ కే చంద్రశేఖర్ లు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు రోడ్డు వేయడంతో నెరవేరిన కల పట్ల హర్షం

10 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పూర్తి

మాట ఇస్తే మడమ తిప్పని ఎమ్మెల్యే అంటున్న ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలకు గత 30 సంవత్సరాలుగా పాఠశాల వెళ్ళుటకు గతుకుల రోడ్డుతో పాదాచార్యులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. దీనితో పాటు వానాకాలం వస్తే పెద్ద పెద్ద గుంతలతో బురదమయం కావడంతో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది కూడా ఎన్నో కష్టాలు చవిచూశారు. ప్రిన్సిపాల్ శ్యామలత అడిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ విద్యార్థుల ప్రయోజనాల దుష్ట తక్షణమే ఎన్ఆర్ఈజీఎస్ పథకములో 10 లక్షల రూపాయలు కేటాయించడంతో నేడు పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు అందుబాటులోకి రావడంతో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు మేధావులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు తప్పక నెరవేరుస్తాం

- కార్మిక సంక్షేమం, యూనియన్ బలోపేతానికి శ్రమించండి
- ఎస్సీడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య
- కేకే 5 గని ఇంచార్జ్ గా కంది శ్రీనివాస్
- గేని ఫిట్ కార్యదర్శిగా గాండ్ల సంపత్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి కార్మికులు ఎంతో నమ్మకంతో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసి ని గెలిపించినందుకు, వారి నమ్మకం నిలబెట్టుకోవాలని, కార్మిక సంక్షేమానికి పాటుపడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) రాష్ట్ర అధ్యక్షుడు,జెబిసిసిఐ ఏఐటీయూసి పర్మినెంట్ సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం అధ్యక్షతన ఏరియాలోని కేకే 5గని నూతన ఫిట్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి సీతారామయ్య ముఖ్య అతిగా హాజరైయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముందుగా నూతనంగా ఎన్నుకోబడిన ఫిట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులు కార్మిక సంక్షేమం కోసం, యూనియన్ బలోపేతానికి నిరంతరం శ్రమించాలని కోరారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులు సిఎంపీఎఫ్ రుణాల విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఏఐటీయూసి కృషి వలన సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. సిఎంపిఎఫ్ పూర్తిగా ఆన్లైన్ లోకి మారుతుందని, మరో నెల రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలుపడతాయని తెలిపారు. అనంతరం కొంతమంది కార్మికులు యూనియన్లో చేరగా వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గని ఏఐటీయూసి నూతన ఫిట్ కంపెనీ ఎన్నుకోగా, గని ఇంచార్జ్ గా కంది శ్రీనివాస్, ఫిట్ ఉపాధ్యక్షుడిగా గోవిందుల రమేష్, ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ కార్యదర్శిగా ప్రేమ్ లాల్, కమిటీ సభ్యులుగా 18 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దపల్లి బానయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు జెట్టి మల్లయ్య, యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై మా అలుపెరుగని పోరాటం ఆగదు

ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు.!చట్టాలు సామాన్యులకేనా..!?

మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ కార్పొరేటర్ అక్రమ నిర్మాణంపై గత నెల 12 న మూసాపేట్ జీహెచ్ఏంసి ,జోనల్ కమిషనర్ ఆఫీసులో ప్రజావాణిలో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని, దీనిపై అదే నెల 16న జోనల్ కమిషనర్ ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని, స్పందించిన జడ్సీ, కార్పొరేటర్ అక్రమ నిర్మాణం యొక్క ఫొటోస్ కూడా నేరుగా తెప్పించుకువడం జరిగింది. కానీ ఎలాంటి చర్యలు తీస్కోలేరు.పలుమార్లు కలిసి చర్యలకు అడిగిన అతితోందర్లోనే కూల్చివేస్తాం అని చెప్పడం జరుగుతుందని, వాస్తవానికి ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు.!చట్టాలు సామాన్యులకేనా..!?అని స్థానిక ప్రజలు తీవ్ర స్థాయిలో అసహనానికి గురవుతున్నారు. దీనిపై నేడు మరొక్కసారి ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కి పిర్యాదు చేసి, సకాలంలో చర్యలు తీసుకోకపోతే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కాంటెస్టడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్ పాల్గొన్నారు.

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోఎదుట పాలాభిషేకం

కాంగ్రెస్ నాయకులు, హరి వర్ధన్ రెడ్డి, బండి రమేష్, సత్యం శ్రీరంగం, తూము వేణు, శేరి సతీష్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 21% ఫిట్ మెంట్ అమలు చేయాలని నిర్ణయించడంతో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా లోని అన్ని బస్ డిపోల ఎదుట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా,బి సి వెల్ఫేర్ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన కూకట్ పల్లి నియోజకవర్గంలోని , కూకట్ పల్లి బస్సు డిపో వద్ద జరిగిన పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ పాలాభిషేకం చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే జీతభత్యాలు,అన్ని రకాల వసతులు సమకూర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి ,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, పుష్ప రెడ్డి ,శేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, రేష్మ ,డిపో మేనేజర్ ఎండీ ఇషాక్, ఎండీ అక్బర్, రామిరెడ్డి, కూకట్పల్లి డివిజన్ అధ్యక్షులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయాలి

ఎస్‌బిఐ చైర్మన్ ను వెంటనే అరెస్టు చేయాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి,మల్లు నాగార్జున్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఎస్‌బిఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేసి, ఎన్నికల బాండ్ల వివరాల ను బహిర్గతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగ విలువలను దిగజార్చే రీతిలో మోడీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానులతో కుమ్మక్కై లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రతి ఏటా కార్పొరేటు సంస్థలకు రుణాలను మాఫీ చేస్తుందన్నారు.ఇందుకు ప్రతిఫలంగా బిజెపి పార్టీ ఈ కార్పొరేటు సంస్థల యజమానుల నుండి ఎన్నికల బాండ్ల రూపంలో బ్యాంకు ద్వారా బిజెపి,మిత్ర పార్టీలు వేలకోట్ల రూపాయల ను ఎన్నికల ఫండ్ గా పొందుతున్నారని విమర్శించారు. దీంతో ఎన్నికల వ్యవస్థను రాజ్యాంగా న్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఈ విధానం సరియైనదికాదన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ, ఇతర మేధావులు సుప్రీంకోర్టును ఇటీవల ఆశ్రయించడంతో ఈ ఎన్నికల బాండ్ల వ్యవస్థ విధానం సరైంది కాదని దీన్ని రద్దు చేస్తూ ఇప్పటివరకు ఎస్‌బిఐ ద్వారా ఏ పార్టీకి ఎంత సొమ్ము ముట్టిందని, ఈ సొమ్మును ఎవరెవరు ఇచ్చారనే వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును బ్యాంకు చైర్మన్,బిజెపి పార్టీ మోడీ అనుసరిస్తున్న దానికి తొత్తుగా వ్యవహరిస్తూ ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే బహిర్గతం చేసే అవకాశం ఉ న్న అలసత్వం వహిస్తున్న బ్యాంకు చైర్మన్ వ్యవహార శైలి సరైందికాదన్నారు.ఇది దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి మంచిదికాదని వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయని పక్షంలో ఎస్‌బిఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల బాండ్ల విషయంలో జరుగుతున్న మోసాన్ని దేశంలో ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాది ఈ విధానాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న,చెన్నబోయిన వీరయ్య, దేవరకొండ బాలయ్య,శిగ శీను,రవి, కొమ్ము విజయ్ కుమార్,శిగ పిచ్చయ్య,వజ్జె సైదయ్య, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలి

శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం

అధ్యక్షులు డా. రవిశంకర్ ప్రజాపతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తొలి తెలుగు మహిళా కవయిత్రి, రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన శాలివాహన (కుమ్మర) జాతి ముద్దుబిడ్డ ఆతుకూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలు ఈ నెల 13 బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఉన్న మొల్లమాంబ విగ్రహం వద్ద ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఉత్సవాలను శాలివాహన జాతి ఆత్మబంధువులందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శాలివాహన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ రవిశంకర్ ప్రజాపతి పిలుపునిచ్చారు.తన రచనలతో శాలివాహన జాతి పేరు ప్రఖ్యాతులను నలు దిశల వ్యాప్తి చేసిన కవయిత్రి మొల్లమాంబ కీర్తి ప్రతిష్టలను స్మరించుకుంటూ ఆమె అడుగు జాడల్లో ప్రతి శాలివాహన (కుమ్మర) ముద్దుబిడ్డ నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

కర్క పెంటయ్య ప్రమీల దంపతుల 50 సం. గోల్డెన్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుకలు

శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జి బండి రమేష్,శేరి సతీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత నేత పిజే ఆర్ ప్రియ శిష్యుడు కర్క పెంటయ్య 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ వివాహ మహోత్సవ కార్యక్రమం మూసాపేట్ ఆంజనేయనగర్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, హాజరై కర్క పెంటయ్య,కర్క ప్రమీల దంపతుల ను శాలువా తో సత్కరించి పూల భోకే అందించి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యలతో, జీవించాలని, 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కర్క నాగరాజు, కర్క రవీందర్, మూసాపేట్ మాజీ కౌన్సెలర్ శ్రీశైలం గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లా సంజీవ్ రెడ్డి, పటోళ్ల నాగిరెడ్డి, వీరేశం గౌడ్,తూము మనోజ్ కుమార్, సాదు ప్రతాప్ రెడ్డి, వెంకన్న డాన్, దిలీప్ గౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో కలకలం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మాఫియా డాన్ నయీం అనుచరుడు, మాజీ రౌడీ షీటర్ మజీద్ బాబా సాయి తేజ డయాగ్నొస్టిక్ సెంటర్ యజమానిపై పట్టపగలే ప్రజలు చూస్తుండ గానే వేటకోడవలితో దాడికి పాల్పడ్డాడు. మెడపై పడాల్సిన కత్తి పోటు గురి తప్పి చేవి క్రింది భాగం తెగటంతో నరేశ్ ప్రాణాలతో బయటపడ్డాడు. భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఎదురుగా ప్రవేట్ డయాగ్నస్టిస్ సెంటర్ ను భువనగిరి మండలం మగ్దుంపల్లి గ్రామానికి చెందిన నరేష్ గౌడ్ గత కొన్ని సంవత్సరాలుగా తేజ డయాగ్నస్టిక్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడు. డయాగ్నొస్టిక్ సెంటర్‌తో పాటు కాన్పుల్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నాడు. గతంలో మాఫియా డాన్ నయీం గ్యాంగ్‌తో సంబంధాలు కలిగి ఉన్న మజీద్ బాబా అని అతను పలు హత్య కేసులలో నిందితుడు. అతని తమ్ముడు ఏరియా ఆసుపత్రి ముందు ఏరియా ఆసుపత్రి ముందు అంబులెన్స్ ను నడుపుతుంటాడు. నరేష్‌కు మజీద్ బాబా గత కొంతకాలంగా విభేదాలు ఉన్నయని తెలిసింది. గతంలో పలుమార్లు వారి ఇరు వురి మధ్య సంఘర్షణలు చోటు చేసుకున్న మళ్లీ కలిసిపో యారని తెలిసింది. ఈ నేపద్యంలో సోమవారం ఉదయం సుమారు 10 గంటల సమయాన కొబ్బరి బొండాలకు ఉ పయోగించే కత్తితో మజీద్ బాబా నరేష్ పై దాడికి పాల్పడ్డాడు. ఈ ఆకస్మిక హత్యాయత్నం దాడిలో అతను తెరుకుని మెడపై

సాయితేజ డయాగ్నొస్టిక్ సెంటర్ యజమాని నరేష్ గౌడ్‌పై హత్యాయత్నం

వేట కోడవలితో పట్టపగలే నయీం మాజీ అనుచరుడి దాడి..

త్రుటిలో ప్రాణాలతో బయటపడిన నరేష్

పోలీసుల అదుపులో నిందితుడు మజీద్ బాబా

దిగాల్సిన కత్తి అదృష్టవశాత్తు చెవి క్రింది భాగం తెగింది. రక్తం మడుగుల్లో ఆస్పత్రి లోపలికి పరుగులు తీశారు. ప్రాణాపాయంతో బయటపడ్డ అతనికి ఆస్పత్రి డాక్టర్లు ప్రథమ చికిత్స నిర్వహించారు. ఈ సంఘటన అనంతరం నరేష్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకొని పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వ్యూహాత్మకంగా టౌన్ పోలీసులు అతని వెంటాడి హైదరాబాద్ చౌరస్తాలో అదుపులో తీసుకొని టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. టౌన్ సిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. హత్యాయత్నం జరిగిన చోట సిసి ఫుటేజ్ లు బయటకు రావడంతో ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పట్టణంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

శ్రీకాంతచారి స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తాం..

ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్..

చట్టసభల్లో బి.సి వాటా పోరాటానికి శ్రీకాంతచారి తల్లితండ్రుల మద్దతు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడు శ్రీకాంతచారి స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి ల వాటా సాధిద్దామని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు అన్నారు. చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ఈ నెల ఒకటిన మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభమైన బి.సి మహా పాదయాత్ర 11వ రోజు 220 కిలోమీటర్లు పూర్తి చేసుకొని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అమరుడు శ్రీకాంతాచారి స్వగ్రామం పొడిచేడు చేరుకొని ఆయన తల్లితండ్రులు వెంకటాచారి, శంకరమ్మ ల దీవెనలు తీసుకొని శ్రీకాంతచారి విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. శ్రీకాంతచారి తల్లిదండ్రులు వెంకటాచారి, శంకరమ్మలు మాట్లాడు తూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం త్యాగం చేసిన మా కుమారుడితో పాటు 1200 మంది బలిదానాలు చేసుకున్నారని, వారు కలలు కన్న తెలంగాణ చూడలేకపోయామని అన్నారు. ఎన్ని ఉద్యమాలు జరిగినా, ఏ ప్రభుత్వాలు మారినా అందులో త్యాగాలు బి.సి లవి అవుతున్న అధికారం, అభివృద్ధి మాత్రం ఆధిపత్య కులాలది అవుతుందని అన్నారు. మనది కాని పోరాటా నికి మన బి.సి లు త్యాగాలు చేసారని అన్నారు. నేడు బి.సి ల అభివృద్ధి కోసం జరిగే ఈ పాదయాత్ర ఉద్యమానికి మేము ముందుంటామని, చట్టసభలలో వాటా సాధించిన నాడే

సామాన్య బి.సి లు చట్టసభల్లోకి వెళ్లగలుగుతారని, అలాంటి ఉద్యమానికి అన్ని విధాలుగా సహకారంగా ఉంటూ కలిసి నడుస్తామని వారన్నారు. పాదయాత్ర బృందాన్ని వారి ఇంటికి ఆహ్వానించి శంకరమ్మ దంపతులు అందరినీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర నాయకులు సింగారపు అరుణ, బుచ్చిబాబు, గడిపిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, నరహరి, విశ్వపతి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

కోతులకు నీటి తొట్టిలను ఏర్పాటు చేసిన జేకే తండా యువకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

వేసవి కాలం ప్రారంభంలోనే ఎండలు మండిపోవడంతో జంతువులు,చిన్న చిన్న పక్షులు దప్పిక తీర్చడానికి నీటి తోట్టిలను ఏర్పాటు చేసి జెకే తండా యువకులు ఉదరతను చాటుకున్నారు. మండలంలోని జెకే తండా శివారులోని అటవీ ప్రాంతంలో కోతులు,ఇతర అటవీ జంతువులు, పక్షులు ఇతర కలల్లో కాలువల ద్వారా వచ్చిన నీటి తో దప్పిక తిర్చుకునేవి కానీ వేసవి కాలంలో నీరు లేక చాలా జంతువులు నీరు అల్లడి పోయి మరణించడం చూసిన యువకులు ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభం కాగానే సుమారు 100 మిటర్లకు ఒక నీటి తొట్టి ఏర్పాటు చేసి సుమారు 10 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గంగారాం,శంకర్, ప్రేమ్ సింగ్,నగేష్, మటూరి సాయికుమార్ లు పాల్గొన్నారు.

సదాశివనగర్ బిజెపి అధ్యక్షునికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ నూతన బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన కుంట రాంరెడ్డిని సోమవారం పద్మాజివాడి గ్రామంలో ధర్మరావు పేట ఎంపీటీసీ మహిపాల్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, మోహన్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు



శేరిలింగంపల్లి కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలి

పట్నం సునీత మహేందర్ రెడ్డి

ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన..

వి.జగదీశ్వర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ప్రతి కార్యకర్త ఒక్క సైనికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు వికారాబాద్ జిల్లా పరిషద్ చైర్మన్,కాంగ్రెస్ నాయకులు పట్నం సునీత రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్ ప్రేమ నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులు మహిపాల్ యాదవ్ ఇతర నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,ఇలియస్ షరీఫ్,మనెపల్లి సాంబశివరావు,సాజిద్, మునాఫ్ ఖాన్,రషీద్,నజీర్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

అర్హత ఉన్న... అందని జీరో బిల్లులు

ఆన్ లైన్ ఎంట్రీ లో పొరపాట్లే కారణమా

గృహ జ్యోతి స్కీంకు దూరమైన అర్హులు

ప్రజా పాలన సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతున్న ప్రజలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



పొరపాటో, గ్రహపాటో కారణంగా వందలాది మంది ఈ నెలలో గృహ జ్యోతి స్కీంకు దూరమయ్యారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ జీరో కరెంట్ బిల్లుకు బదులు వందలాది రూపాయల బిల్లులు చేతికందడంతో అయోమయానికి గురయ్యారు. ఈనెల 1వ తేదీ నుండి విద్యుత్ సిబ్బంది కరెంట్ బిల్లులు జారీ చేస్తున్నారు. అయితే గృహ జ్యోతి స్కీం కు అప్లై చేసుకున్న చాలామంది 200 యూనిట్ల లోపే కరెంటు వాడుకున్నప్పటికీ జీరో బిల్లులు మాత్రం రావడం లేదు. జీరో బిల్లులకు బదులు వందల రూపాయల బిల్లు చేతిలో పెట్టడంతో అయోమయానికి గురయ్యారు. సదాశివ నగర్ మండలం ఉత్నూర్ గ్రామానికి చెందిన గృహ జ్యోతి లబ్ధిదారులు ఇదేమిటని విద్యుత్ లైన్మెన్ మోహన్ సింగ్, జేఎల్ఎం తుకారం సిబ్బందిని ప్రశ్నిస్తే ప్రజాపాలన సేవా కేంద్రాలలో సంప్రదించాలని సూచిస్తున్నారు. దీంతో అర్హులైన లబ్ధిదారులు జిరాక్స్ పేపర్ తో ప్రజాపాలన సేవ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. అభయ హస్తం దరఖాస్తు ఫారంలో తప్పులో

ప్రజా పాలన అప్లికేషన్ల ఆన్లైన్ ఎంట్రీలో ఆపరేటర్ల తప్పుల వల్లనొ మొత్తం మీద గృహ జ్యోతి స్కీంకు దూరమయ్యారు. మళ్లీ ప్రజాపాలన కేంద్రాలలో అప్లై చేసుకున్న అర్హులను గుర్తించి వెంటనే అధికారులు స్పందించి అర్హులైన లబ్ధిదారులకు కరెంటు జీరో బిల్ అందే విధంగా చూడాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం హర్షణీయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం

ఇండ్ల పట్టాలు ఇవ్వాలని విజ్ఞాపన ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ ఇండ్లు ఇండ్ల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో విజ్ఞాపన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పూలాబిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలకు ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని, అందుకే ప్రజలు అధికారానికి దూరంగా ఉంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం పట్ల ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షుడు ధ్యారంగుల కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలో దుబ్బా ప్రాంతంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలని అడిషనల్ కలెక్టర్ కు వ్యక్తిగత దరఖాస్తులను అందజేశారు. నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేర్రిపోతుల శ్రీధర్, గంగాధర్, భాస్కర్, లావణ్య, రామచందర్, మునవర్, రహమత్, స్వప్న, లత, నాగలక్ష్మి, 400 మంది ప్రజలు పాల్గొన్నారు.

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో అభిషేకాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో సోమవారం నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో మూలవిరట్టుకు అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయ కోశాధికారి ధన గారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురుషోత్తం శర్మ మంత్రం చరణాల మధ్య అభిషేకాలు చేశారు. అనంతరం 18 మెట్లకు పడిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజావాణికి 95 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను వెంటదివెంట పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్టీసీ

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఆర్టీసీ బస్సు ఇక్కట్లు తప్పడం లేదు. కామారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు నంబర్ ఏపీ 29 జెడ్ 2616 గల బస్సు రామాయంపేట నుండి కామారెడ్డి వస్తున్నది. బిక్నూర్ టోల్ గేట్ దగ్గర విద్యార్థులు పరీక్ష రాసేందుకు నిరీక్షించగా, కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు టోల్గేట్ దగ్గర ఆపక విద్యార్థులు అయోమయంలో పడ్డారు. వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు కారుపై బీటీఎస్ వరకు వెళ్లి బస్సును అడ్డగించగా బస్సు డ్రైవర్, కండక్టర్ బస్సులో ప్రయాణికులు ఎక్కువగా ఉన్నారని, అందుకే అపలేమని తల్లిదండ్రులకు సమాధానం చెప్పారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కామారెడ్డి డిపో మేనేజర్ కు డిపో కండక్టర్, డ్రైవర్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని సమాధానం తెలిపారు.

పేదవారి సంక్షేమమే మోడీ చిరకాల వాంఛ..

ఇబ్రహీంపెట్ గ్రామంలో ఉజ్వల ఉచిత సిలెండర్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పేదవారి సంక్షేమమే మోడీ చిరకాల వాంచ అని భాజపా బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి ఎండల లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం మండలంలోని ఇబ్రహీంపెట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉజ్వల సిలెండర్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో 30 మంది నిరుపేదలకి సిలిండర్లు పంపిణీ చేశారు. భాజపా ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం అని అవినీతి,అక్రమాలకు తావులేని ప్రభుత్వం అన్నారు .ఉజ్వల పథకం ద్వారా కనీసం గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేదలకు ఉచితంగా పంపిణీ చేసిన ప్రభుత్వం మోది ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా యువజన నాయకులుయెండల లక్ష్మి నారా యణ పైడిమల్ లక్ష్మి నారాయణ, గూడుగుట్ల శ్రీనివాస్,తృప్తి శివ ప్రసాద్, దత్త పురం సాయి బాబా విక్కీ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ రాధ కృష్ణ, అక్కంగారి దత్తు, చాకలి శ్రీనివాస్, సంతోష్, రవి, శివకుమార్, ప్రవీణ్ కుమార్,కుమ్మరి సంతోష్, మల్గారి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నల్ల చెరువును పరిశీలించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రం పరిధిలోని నల్ల చెరువును సోమవారం పరిశీలించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .చెరువు నుండి నీళ్ళు పొలాలకు రాకుండా తూములో చెత్త అడ్డంగా ఇరుక్కుని పొలాలకు నీరందడం లేదని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పోచారం కి సమాచారం ఇవ్వడంతో పోచారం ఈరోజు స్వయంగా నల్ల చెరువు తూమును పరిశీలించారు.ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఈ యాసంగిలో అలీసాగర్ వరకు 1.30 లక్షల ఎకరాలలో సాగునీరు అందించడానికి ప్రణాళిక తయారు చేశాం.ఏడు విడతలుగా సాగునీరు అందిస్తున్నాం.ప్రస్తుతం ఆరవ విడత నీటి విడుదల కొనసాగుతుంది.ప్రతి ఎకరాకు సాగునీరు అందే విదంగా చర్యలు తీసుకుంటున్నాం. బీర్కూరు నల్ల చెరువు కింది 650 ఎకరాల ఆయకట్టు ఉన్నది.చెరువు తూములో ఏదో ఇరుక్కోవడంతో నీళ్ళు బయటకు రావడం లేదని స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు నాకు సమాచారం ఇచ్చారు.పరిస్థితిని పరిశీలించడానికి స్వయంగా వచ్చాను. సాగునీటి శాఖ అధికారులను పిలిపించి మాట్లాడాను.నీటి అడుగున చెత్త, ఇతర అడ్డంకులను శుభ్రం చేయడంలో నిపుణులను పిలిపించి రేపు సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. నిపుణులతో పరిష్కారం కాకపోతే తూముకు అడ్డంగా చెరువులో మట్టి కట్ట వేసి తూమును పూర్తిగా శుభ్రం చేయిస్తాం.ఎకరాం కూడా ఎండిపోకుండా పంటలను కాపాడుతాం. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, సాగునీటి శాఖ అధికారులు పోచారం తో ఉన్నారు.

సుంకినిలో బోరు వేయించిన కాంగ్రెస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు సుంకిని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు సోమవారం బోర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ గయక్వాడ్ హనుమంతు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మల్లుకొండ, వారు మాజీ ఎంపీటీసీ సభ్యులు హనుమంతరావు, సీనియర్ నాయకులు నల్గొండ అశోక్, మారుతి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ,పాల్గొన్నారు.

సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీపీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం జలాల్పూర్ గ్రామంలో ఎంపీపీ మేక లక్ష్మీ వీర్రాజు సోమవారం నూతన సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, సురేష్ బాబు, రాజిరెడ్డి, బజ్జ నాయక్, దశరథ్, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

వార్కారి సప్తహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం హంగర్గా గ్రామం, బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయిపేట గ్రామంలోని హనుమాన్ ఆలయాలలో జరుగుతున్న సప్తహా కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రైవేట్ బంకులతో పోలిస్తే ప్రభుత్వ శాఖల అవుట్ లెట్ లు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయి

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

పోలీస్ వేల్ఫేర్ సొసైటీ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రైవేటు పెట్రోల్ బంకులతో పోలిస్తే ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే అవుట్ లెట్ లు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఔట్ లెట్ ను నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను సోమవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రైవేటు పెట్రోలు బంక్ ల కంటే కూడా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ఔట్లెట్లు ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాయని అన్నారు. అంతేకాకుండా పోలీస్ శాఖ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడే ఈ పెట్రోల్ బంక్ నుంచి వచ్చే లాభాలను పోలీసు కుటుంబాల సంక్షేమానికి

వెచ్చించాలని నిర్ణయించడం ఎంతో గొప్ప విషయమని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్ ను అభినందించారు.

వచ్చే లాభాలను పోలీసు కుటుంబాల సంక్షేమానికి వెచ్చిస్తాం.. సిపి కల్మేశ్వర్

పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పెట్రోల్ బంక్ నుంచి వచ్చే లాభాలను పూర్తిగా పోలీస్ కుటుంబాల సంక్షేమానికి వెచ్చిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సి.జి.యం శుభ్రత్ రత్ మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఐ.ఓ.సి ఔట్ లెట్ ప్రారంభించడం ఇదే ప్రథమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఐ.పి.ఎస్. బి. చైతన్య రెడ్డి, సీనియర్ మేనేజర్ మోహన్ కిషోర్, నిజామాబాద్ ఆర్మ్ డ్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, నాగయ్య, నిజామాబాద్ ఐ.ఓ.సి.సి.ఎల్ ఆఫీసర్ క్రాంతి కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపులో ప్రజలు సహకరించాలి : ఎంపీడీవో గోపాలకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆర్థిక సంవత్సరం ముగింపులో బకాయి బకాయి ఉన్న ఇంటి పన్నులను గ్రామస్తులు వెంటనే చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... ఎడపల్లి మండలంలోని 17గ్రామ పంచాయతీలలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు అలాగే ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో గ్రామాల్లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను చెల్లించేందుకు గ్రామ ప్రజలు ముందుకు రావాలని సూచించారు. వివిధ గ్రామాలలో బకాయి ఉన్న పన్నుల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. టాక్స్ డిమాండ్ ప్రకారము ప్రజలు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో 100% పన్నుల వసూళ్లు పూర్తిచేసే లక్ష్యంగా సెక్రెటరీలు ఎంపీఓ ప్రత్యేక డ్రైవ్ను నిర్వహిస్తున్నారని ఈ క్రమంలో ఎడపల్లి మండలంలో జంలం,ధర్మారం, గ్రామాలు 100% పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేశారన్నారు. అలాగే మరో వారం రోజుల్లో మరో మూడు గ్రామాలు బాపునగర్, ఎమ్మెస్సీ ఫారం, దుబ్బతండా శాతం లక్ష్యాన్ని పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 31లోగా ఎడపల్లి మండలంలోని 17 గ్రామాల్లో 100% పన్నుల వసూళ్ల లక్ష్యంగా కార్యదర్శులు ఎంపీఓ పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో

ఎంపీఓ సుభాష్ చంద్రబోస్ ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

అనారోగ్య సమస్యలు,ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి గ్రామ శివారులోని ఓచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి జైతాపూర్ గ్రామానికి చెందిన మాతంగి సాయిలు (54) అనే వ్యక్తి గతంలో కూరగాయలు అమ్ముతూ బతుకుతుండేవాడు ఇటీవల అతనికి పక్షవాతం రావడంతో అనారోగ్యం పాలై వ్యాపారాన్ని మానేశాడు. ఆరోగ్యం క్షీణించడం,ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సోమవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిన సాయిలు గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనంలో ఓచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు కుటుంబీకులకు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడు సాయిలు భార్య మాతంగి గంగమణి

పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

స్పృహ కోల్పోయిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన చింతకాని పోలీస్ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం నుంచి కంచర్ల అరవింద్ (35 సంవత్సరాలు సుమారు) అనే వ్యక్తి స్వగ్రామానికి అనగా బోనకల్ మండలం చొప్పకట్ల పాలెం గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో తిరుమలాపురం రోడ్ సమీపంలో తన మోటార్ సైకిల్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకుపోయింది. స్పృహ కోల్పోయిన వ్యక్తి అరవింద్ ను ఆంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన చింతకాని పోలీస్ సిబ్బంది.

నాసిరకంగా నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ పనుల కాంట్రాక్టర్ ను మార్చాలి

పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలో రూ.18 కోట్లతో నిర్మిస్తున్న సైన్స్ బిల్డింగ్ ను నాసిరకంతో నిర్మిస్తున్నారని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఆరోపించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సైన్స్ బిల్డింగ్ పర్యవేక్షించారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులలో పగుళ్లు ఏర్పడ్డాయని యూనివర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేయగా ఇప్పటివరకు తరగతి గదులకు మరమత్తులు చేయలేదని, మొత్తం 8 రూములలో ప్లాస్టింగ్ పూర్తయి సున్నం వేసిన తర్వాత పగుళ్లు ఏర్పడ్డాయని, బిల్డింగ్ కూలే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కోట్ల రూపాయలతో నిర్మించిన గదులలో పగుళ్లు ఏర్పడడం ఏంటని, నాసిరకం పనులపై వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పనులు మొత్తం నత్త నడకన నడుస్తూ నాసిరకంగా కడుతున్నారని తన పరిశీలనలో స్పష్టంగా వెల్లడైందన్నారు. కావున వెంటనే ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వేరే కాంట్రాక్టర్కు పనులు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రస్తుతం జరుగుతున్న నాసిరకంగా పనులపై వైస్ ఛాన్సలర్కు, రాష్ట్ర ప్రభుత్వానికి పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటి నాయకులు రవీందర్, అక్షయ్, హన్మండ్లు, మణికంఠ, సాయికృష్ణ, భాస్కర్, ప్రవీణ్, సాయి ప్రకాష్, తదితదిరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్రావు

జి. ఆర్. మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ, ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తమ సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం ఈ విధమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్రావు అన్నారు. జి ఆర్ మెమోరియల్ సొసైటీ, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ప్రత్యేక అతిథిగా నగర మేయర్ దండు నీతూ కిరణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అపర్ణ, తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సమాఖ్య మహిళా విభాగం అధ్యక్షురాలు శారద హాజరయ్యారు. ముందుగా జి ఆర్ ఎం సొసైటీ అధ్యక్షుడు నరేష్ బాబు మాట్లాడుతూ తమ కార్యక్రమాలను వివరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సుమారు 45 మంది విభిన్న రంగాలకు చెందిన మహిళలను ఆహ్వానించి సన్మానిస్తున్నట్టు ఆయన తెలిపారు. తమ సామాజిక కార్యక్రమాలన్నింటినీ తన పెన్షన్ డబ్బులతో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. తదుపరి ఆక్స్ఫర్డ్ పాఠశాల నిర్వాహకులు మామిడాల మోహన్ మాట్లాడుతూ... నరేష్ బాబుతో తనకు 45 సంవత్సరాల అనుబంధం ఉందని, వారితో కలిసి ఈ కార్యక్రమాలన్నింటిలో భాగం పంచుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం సొసైటీ కార్యదర్శి మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ మన పిల్లలకు సాంప్రదాయ, సంబంధాలను, అనుబంధాలను నేర్పాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకి విద్యతో పాటు చక్కని సంస్కారాన్ని నేర్పాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రతి తల్లి తమ పిల్లలని బాధ్యతాయుతంగా పెంచాలని, వారి భవిష్యత్తు నిర్మాణ నిర్మాణాత్మకంగా ఉండడానికి తగువిధంగా పిల్లలకు సహాయపడాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన నిజామాబాద్ చైర్ పర్సన్ నీతూ కిరణ్ మాట్లాడుతూ.., ప్రతి మహిళ తనను తాను గుర్తించి సమాజంలో ఒక మంచి వ్యక్తిగా ఎదగాలని, మహిళలను కూడా తమ తమ ప్రతిభతో ముందుకెళుతున్నారని, సమాజంలో మంచి గుర్తింపును పొందుతున్నారని ఆమె తెలియజేశారు. సుమారు 100 సంవత్సరాల క్రిందట మహిళలకు ప్రత్యేకమైన రోజు ఉండాలని, ఆ రోజు తమ తమ రంగాల్లో అభివృద్ధి చెంది వారి ప్రతిభని సాధికారతని ప్రపంచానికి తెలియజేయాలని, ఈ కార్యక్రమాన్ని ఆరంభించారని ప్రపంచానికి తెలియజేయాలని ఈ మహిళా దినోత్సవానికి రూపకల్పన చేశారని ఆమె తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు మాట్లాడుతూ.. తమ సొంత ఖర్చుతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అభినందిస్తూ ఇలాంటి ఎన్నో మంచి సామాజిక కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. ప్రపంచంలోని అన్ని దేశాల మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. మన రాష్ట్ర మహిళలకు ప్రభుత్వ పరంగా కూడా అన్ని రకాలుగా రిజర్వేషన్లతో పాటు సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యాన్ని కలుగజేస్తున్నారని, అది చాలా ఆనందదాయకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో45 మంది మహిళలని సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. అనంతరం ఆక్స్ఫర్డ్ సొసైటీ తరఫున మామిడాల మోహన్ జి. ఆర్. ఎం. సొసైటీ అధ్యక్షుడు నరేష్ బాబు సహకారం లేనిది ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం కష్టమని నరేష్ బాబుకు సహకరిస్తున్న లీల ధన్యులని కొనియాడుతూ ఆమెని "ఉత్తమ ఇల్లాలు" బిరుదుతో ఘనంగా సత్కరించారు. తదుపరి ముఖ్య అతిథులని మెమొంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభ కనబరిచిన మహిళలని 45 మందిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఆక్స్ఫర్డ్ పాఠశాలకు చెందిన స్వాతి శ్రీనివాసులను ఉత్తమ తల్లిదండ్రులుగా ఎంపిక చేసి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆక్స్ఫర్డ్ పాఠశాల సిబ్బందికి యాజమాన్యం తరఫున 15 లక్షల పోస్టల్ ప్రమాద బీమా పత్రాలను, ఉపాధ్యాయ సిబ్బందికి ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. తర్వాత జిఆర్ఎం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ, క్యారం, ముగ్గుల పోటీల్లో విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆక్స్ఫర్డ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు తల్లులకి పాఠశాల ఉపాధ్యాయినులకు బహుమతుల వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిఆర్ఎం సొసైటీ సభ్యులు, ఆక్స్ఫర్డ్ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు విద్యార్థులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో వివిధ పోస్టుల కోసం దళారులను నమ్మి మోసపోవద్దని, దరఖాస్తు గడవు సోమవారంతో ముగిసిందని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. సుదర్శనం తెలియజేశారు. ఆర్ బి ఎస్ కే లో జాతీయ ఆరోగ్య మిషన్లో వివిధ పోస్టుల కోసం అనగా వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు, స్టాఫ్ నర్సులు, డాటా ఎంట్రీ ఆపరేటర్, న్యూట్రిషన్ కౌన్సిలర్, ఎపిడమాలజిస్ట్, ఏఎన్ఎం, ఫార్మాసిస్టు, డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉద్యోగాల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ముగిసిందన్నారు. కావున ఈ పోస్టులన్నీ పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే నియామకాలు చేపడతామని తెలియజేశారు. నియామకాల విషయంలో ఎలాంటి దళారులు, పైరవీకారులను అంగీకరించమని తెలియజేశారు. దరఖాస్తుదారులు పైరవీకారులను నమ్మి వారికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సూచించారు. ఇంతకు ముందు జరిగిన అన్ని నియామకాలు పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు పైరవీలకు సంబంధించిన సమాచారం తెలిస్తే మా కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన ఆర్డీవో దత్తు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నూతన ఆర్డీవో గా శ్రీరాం దత్తు సోమవారం పదవి భాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఆర్డీవో రాజాగౌడ్ ఆర్మూర్ కు బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో ఆదిలాబాద్ జిల్లా నుండి శ్రీరాం దత్తు బోధన్ లో భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నూతనంగా పదవి భాధ్యతలు చేపట్టిన ఆర్డీవో శ్రీరాం దత్తును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బయల్పడిన విగ్రహాల వద్ద అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో ఈత వనంలో మహా శివరాత్రి రోజున బయల్పడ్డ నందీశ్వరుడు శివలింగాల విగ్రహాల వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు భజన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈక్రమంలో సోమవారం శివునికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో గ్రామస్తులు యువకులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం వేద పండితులు అభిషేకాలు అర్చనలు కార్యక్రమాలు చేపట్టారు. దశాబ్దాల నాటి విగ్రహాలు కావడంతో అక్కడ ప్రత్యేకత సంతరించుకుంది ఆస్థలంలో శివాలయం నిర్మించాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

సీనియర్ నేషనల్ హాకీ చాంపియన్షిప్‌కు జిల్లా క్రీడాకారులు

తెలంగాణ రాష్ట్ర మహిళా జట్టులో ముగ్గురికి స్థానం

పూణే లో జరిగే టోర్నీలో ప్రాతినిధ్యం వహించనున్న ప్రీతి, మమత, శ్రీ చందన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సీనియర్ నేషనల్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు నిజామాబాద్ జిల్లా నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విశాఖ గంగారెడ్డి, సదమస్తుల రమణా తెలిపారు. తెలంగాణ హాకీ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో ఇటీవల నిర్వహించిన సీనియర్ ఉమెన్ హాకీ ఓపెన్ సెలక్షన్స్ లో నిజామాబాద్ జిల్లా నుంచి 15 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారుల్లో దార్ల ప్రీతి, మమత, శ్రీ చందన ఉన్నారు. వీరు ఈనెల 13 నుంచి 23 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరగనున్న 14వ హాకీ ఇండియా సీనియర్ ఉమెన్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి సీనియర్ హాకీ ఛాంపియన్షిప్ కు ఎంపికైన ముగ్గురు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ సర్టిఫికెట్స్ తో మనకు ప్రభుత్వ ఉద్యోగానికి 2% రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా వ్యామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, కోశాధికారి పింజ సురేందర్, సంఘ సభ్యులు జీ. వీ. నరసింహారెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం. డి. ఆరిఫ్, ఎం. డి. జావిద్, డి. చిన్నయ్య, రిటైర్డ్ హాకీ కోచ్ హర్షవర్ధన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. అంజు, ఈసీ మెంబర్స్ నాగేష్, సంతోష్ ఠాకూర్, సీనియర్ హాకీ క్రీడాకారులు జిమ్మి రవి, సుధీర్, కత్తి శ్రీనివాస్, నవనీత్, రాహుల్, సాయి తేజ తదితరులు జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారులను అభినందించి హర్షణ వ్యక్తం చేశారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం

ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందాం

పేదలకు విద్యను దూరం చేయడానికే ఎన్ ఈ పి 2020

ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం

ఎన్ ఈ పి కి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ ఎఫ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం పిలుపునిచ్చారు. ఎన్ఈపికి వ్యతిరేకంగా తెలంగాణ యూనివర్సిటీలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘురాం మాట్లాడుతూ విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం - 2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం - 2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్యా కార్పొరేటీకరణ, కాషాయికరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని అన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులు హిందుత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఇప్పటికే పేద వర్గాలకు అందని ద్రాక్షగా మారిన విద్య ఎన్ ఈ పి అమలుతో విద్యకు మరింత దూరం చేయబడుతారని తెలిపారు. ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ ఈ పి కి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మేధో మథనానికి కేంద్రాలైన యూనివర్సిటీ విద్యార్థులు ఎన్ ఈ పి కి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి మద్దతు తెలిపిన తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ పున్నయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ చారి, స్వామి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి కరక గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విష్ణు, పిడిఎఫ్ జిల్లా కార్యదర్శి జన్నారం రాజేశ్వర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ నగర సహయ కార్యదర్శి నవీన్ కృష్ణ, యూనివర్సిటీ నాయకులు అజయ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యూరియస్ టైక్వాండో అకాడమీలో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో గల క్యూరియాస్ టైక్వాండో అకాడమీలో టైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో 100 మందికి పైగా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి బెల్ట్ లు సాధించారని అకాడమీ కోచ్ మాస్టర్స్ వినోద్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నిజామాబాద్ అర్బన్ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ అస్సోషియేషన్ అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ మాట్లాడుతూ పిల్లలు బాల్యం నుంచే ఆత్మరక్షణ విద్య కచ్చితంగా నేర్చుకోవాలని క్రీడాకారులకు సూచించారు. తదనంతరం బెల్టులు ప్రదానం చేసి ప్రమోషన్ టెస్ట్ లో అర్హత సాధించిన వారందరిని అభినందించారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పంచాయతీ కార్మికులకు పరిష్కరించాలని, అలాగే గత 8 నెలలుగా చల్లనించాల్సిన జీత బకాయిలను వెంటనే చెల్లించాలని లేదు యెడల పోరాటం చేస్తామని గ్రామపంచాయతీ కార్మికులు హెచ్చరించారు. ఏమేరకు రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జేఏసి పిలుపుమేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు ధర్నా నిర్వహించి నిరసన చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను ఎంపీఓ శుభాష్ చంద్రబోస్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ మాట్లాడుతూ... తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యేల ఇంటిముందు ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది ఎండలు పెరగడంతో దానిని వాయిదా వేసుకొని ఎంపీడీఓ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టి నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో అన్ని గ్రామపంచాయతీల్లో జీపీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు బకాయి అయ్యాయని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండువేల కోట్ల రూపాయల వేతనాలు బకాయి ఉన్నాయని, అందులో కేవలం నిజామాబాద్ జిల్లాలోనే 50 కోట్ల రూపాయల వేతనాలు బకాయి ఉన్నాయన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల21 లోగా వేతన బకాయి ల గ్రాంటును ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా జీపీ కార్మికుల, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరుగట్ల శ్రీను, కుంట సంతోష్, అందం గంగాధర్, రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్, పద్మ, సులోచన, రాధ, రోజా, సాయవ్వ, అబ్బవ్వ, బాలమణి, రాజయ్య, ఎల్లయ్య, ప్రవీణ్, కిషన్, లింగం, సింహాద్రి, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలి

ఎన్నికల ఎలెక్ట్రోల్ బాండ్లను వెంటనే విడుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించి మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికల బాండ్ల పేరుతో రాజ్యాంగ విరుద్ధంగా నిధులను సేకరించటాన్ని సుప్రీంకోర్టు తప్పుపడుతూ మార్చ్ 6వ తేదీ లోపు ఎన్నికల ఎలక్ట్రోల్ బాండ్ల వివరాలను వెంటనే ఎన్నికల కమిషన్కు సమర్పించాలని ఆదేశించినప్పటికీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యం గడువు ముగిసేటప్పుడు మరొక 116 రోజులు సమయం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ప్రధానంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి బ్యాంకులో జరిగే అన్ని లావాదేవీలు ఆన్లైన్ విధానంలోనే కొనసాగుతున్నప్పటికీ ఎన్నికలు ముగిసే వరకు సమయాన్ని కోరటం అంటే బిజెపి ఒత్తిడికి తలకి వారికి సహాయం చేయడమే అవుతుందని ఆయన విమర్శించారు. అందువల్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని, ఎన్నికల ఎలెక్టోరల్ బాండ్లను వెంటనే విడుదల చేయాలని, వాటిని ఎన్నికల కమిషన్కు సమర్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి పెద్ద లకు సహాయం చేయటంతో వారి ద్వారా ఆర్థిక లబ్ధిని పొంది ఎన్నికల్లో ఎన్నికైన ప్రభుత్వాలను లొంగదీసుకోవటానికి ప్రయత్నించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, పి. వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు పెద్ది సూరి, సుజాత, కటారి రాములు, నల్వాల నరసయ్య, మున్నాభాయ్, పద్మ, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీలో జాప్యం లేకుండా అందజేయాలి

లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

హాజరైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో జాప్యం లేకుండా వీలైనంత త్వరలో అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి, వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష నూటపాదహారు రూపాయలు పంపిణీ చేస్తుందని, ఈ చెక్కులు జారీ చేయడంలో జాప్యం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం అర్జీ పెట్టుకున్న అర్హులందరికీ వీలైనంత త్వరగా చెక్కులు విడుదల చేయాలనీ సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానన్న హామీ నెరవేర్చాలని, ఆడబిడ్డలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో అర్హులైన 895 మందికి చెక్కుల పంపిణీ జరుగుతుందని అందులో కల్యాణ లక్ష్మి 211, షాది ముబారక్ 684 పంపిణీ చేశామన్నారు. అనంతరం అర్హులైన వారికీ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బిజెపి కార్పొరేటర్లు, నాయకులు, ఎమ్మార్వోలు, అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 12-03-2024

నేడు కేబినెట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో పలు కీలకమైన అంశాలపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. సచివాలయంలో మంగళవారం ఉదయం 12 గంటలకు సమావేశం జరిగేలా ప్రాథమికంగా షెడ్యూల్‌ను ప్రభుత్వం రూపొందించింది. అందులో భాగంగా నిర్దిష్టమైన ఎజెండా రూపొందించనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం లాంఛనంగా భద్రాచలంలో అట్టహాసంగా సోమవారం సిఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రి వర్గ సహచరులతో కలిసి ప్రారంభించిన నేపథ్యంలో హడ్కో నుంచి రూ. 3 వేల కోట్ల రుణాలు సమకూర్చుకోడానికి హౌజింగ్ బోర్డుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వడానికి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించి హౌసింగ్ బోర్డు రుణాలు తీసుకోవడానికి ఆమోదం తెలుపనున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మిలో నెలకు రూ. 2,500 చొప్పున మహిళలకు ఆర్థిక సాయం అందించడంపై కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలపనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో స్వయం సంఘాల రాష్ట్ర స్థాయి మహిళా సదస్సుకు సిఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.

దేశాభివృద్ధిపైనే నిత్యం బిజెపి దృష్టి

విపక్షాలు ఎప్పుడురీ ఎన్నికల కోసం ఎదురుచూపులు: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశాభివృద్ధిపైనే బిజెపి దృష్టి ఎప్పుడూ ఉంటుందని, విపక్ష పార్టీల దృష్టి ఎన్నికలపై ఉంటుందని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం తమ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో శంకర్‌పల్లి పట్టణ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా ఆధ్వర్యంలో రెండు వందల మంది కార్యకర్తలు, సర్పంచ్ ఇంద్ర, లక్ష్మణ్ ఆధ్వర్యంలో వంద మంది కార్యకర్తలు కాషాయం కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఒక విజన్‌తో పని చేసేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ప్రజాస్వామ్యంలో మార్పులు సహజమని, ప్రజలు మెచ్చిన ప్రభుత్వాలు వస్తాయని దేశ, విదేశాలలో ప్రధాని మోడీ పేరు మార్మోగుతుందన్నారు. అంతర్జాతీయంగా ఒక సర్వేలో గొప్ప ప్రధానమంత్రి ఎవరని అడిగితే 63 శాతం మంది నరేంద్ర మోడీ పేరు చెప్పారన్నారు. అమెరికా, బ్రిటన్, జపాన్, జర్మనీ దేశాధినేతలను కాదని, మోడీనే గొప్ప ప్రధానిగా పేర్కొన్నారన్నారు. భారతదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా ఎదుగుతుందన్నారు. తెలంగాణను ధనిక రాష్ట్రమని చెప్పి ధనమంతా కాళేశ్వరంలో కుమ్మరించారని బిఆర్ఎస్ నేతలను దుయ్యబట్టారు. దీంతో కెసిఆర్ కుటుంబ సభ్యులు ధనవంతులయ్యారని తెలిపారు. ఉచిత బియ్యం , వరికి మద్దతు ధర, సబ్సిడీపై యూరియా ఇస్తుంది మోడీయేనన్నారు. తెలంగాణకు అన్ని విధాల బిజెపి సహాయపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, విశ్వా రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు గాయత్రి, రాజ కుమార్, రాజాచంద్ర, రాజేంద్ర సింగ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సినీనటి సౌమ్యజానుకు హైకోర్టులో ఊరట

న్యూఢిల్లీ :సినీ నటి సౌమ్య జానుకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. బంజారాహిల్స్ పీఎస్‌లో తనపై నమోదైన కేసులో పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలివ్వాలంటూ సౌమ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గత వారం కారును రాంగ్ రూట్లో నడుపుతూ ప్రధాన రహదారిపై వస్తున్న సినీ నటి సౌమ్యను ట్రాఫిక్ హెూంగార్డు అడ్డుకున్నారు. దీంతో సౌమ్య కారు దిగి హెూంగార్డును దూషించడంతో పాటు దాడికి యత్నించింది. హెూంగార్డు ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు సౌమ్యపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్ల ఆధారంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే కేసులున్నాయి.ఈ క్రమంలో పిటిషన్‌ను విచారించిన హైకోర్టు చట్ట ప్రకారం 41ఏ నోటీసులు ఇచ్చిన తర్వాతే దర్యాప్తు చేయాలని ఆదేశించింది. ఈ నెల 11వ తేదీలోపు దర్యాప్తు అధికారి ఎదుట విచారణకు హాజరు కావాలని సౌమ్యకు సూచించింది. దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని అధికారులు అడిగిన వివరాలు తెలపాలని ఆదేశించింది. దీంతో సౌమ్య బంజారాహిల్స్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంపై జాను ఇటీవల మీడియాతో మాట్లాడారు 'ఆరోజు జరిగిన విషయం మొత్తం పోలీసులకు చెప్పా. నేను ఎవరిపైనా దాడి చేయలేదు. జాగ్వార్ కారు కూడా నాది కాదు.. మా ఫ్రెండ్. మీడియాలో నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ రోజు రాంగ్ రూట్లో వెళ్లింది వాస్తవమే.. నాది పొరపాటే మళ్లీ మీడియా ముందుకు వచ్చి అన్ని వివరాలు వెల్లడిస్తా' అని తెలిపారు.

పార్లమెంటు, ఎంఎల్‌సి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

మంత్రి జూపల్లి కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే పార్లమెంట్, ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే మళ్లీ పునరావృతం కానున్నాయని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. షాద్ నగర్ బైపాస్ రోడ్ లో ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యం లో కొందుర్గు ఎంపీపీ గోపాల్ తో పాటు ఇద్దరు ఎంపీటీసీలు బిఆర్ఎస్‌ను వీడి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి వారికి కాంగ్రెస్ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ%్ర% గడిచిన పదేండ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు రంగుల కల చూపించిందని, అందుకే తెలంగాణ ప్రజలు అస్తవ్యస్త, అవినీతి, అప్రజాస్వామిక బిఆర్ఎస్ ప్రభుత్వానికి పాతరేసి, కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోందని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని తెలిపారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎంఎల్‌సి , పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్, వనపర్తి ఎంఎల్ఏ మేఘరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తమ అభ్యర్థిత్వాన్ని ఆమోదించాలని గవర్నర్‌కు దాసోజు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తమ ఎంఎల్‌సి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని బిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ గవర్నర్ తమిళసై కు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాజ్‌భవన్‌లో ఈ మేరకు గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాను అమలు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. తాము వివిధ వర్గాలకు అందించిన సమాజిక సేవలను ఈ సందర్భంగా గవర్నర్ దృష్టికి తెచ్చారు. అనంతరం రాజ్ భవన్ గేటు దగ్గర నమస్కారం పెడుతూ వెను తిరిగారు.

ఎన్నికల బాండ్ల వివరాలు ఇవ్వాల్సిందే

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడిపై తమకు జూన్ 30 వరకు వ్యవధి ఇవ్వాలని కోరుతూ భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బిఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. మంగళవారం (మార్చి 12) కల్లా ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని సుప్రీంకోర్టు ఎస్‌బిఐని ఆదేశించింది. మార్చి 12వ తేదీన బిజినెస్ అవర్స్(పని గంటలు) పూర్తయ్యేలోగా ఎన్నికల కమిషన్‌కు పూర్తి వివరాలను సమర్పించాలని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్‌బిఐని ఆదేశించింది. ఎస్‌బిఐ నుంచి అందుకున్న సమాచారాన్ని మార్చి 15వ తేదీ సాయంత్రం 5 గంటలకల్లా తన వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం తమ వద్ద సిద్ధంగా అందుబాటులో ఉందని ఎస్‌బిఐ తన పిటిషన్‌లో సూచించిందని, జూన్ 30 వరకు తమకు గడువును పొడిగించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నామని సుప్రీంకోర్టు తెలిపింది. మార్చి 12వ తేదీ బిజినెస్ అవర్స్ ముగిసేలోగా వివరాలను వెల్లడించాలని ఆదేశిస్తున్నామని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. రాజ్యాం గ ధర్మాసనం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా. కాగా..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల బాండ్ల పథకాన్ని రాజ్యాంగవిర్ధంగా పేర్కొంటూ ఈ పథకాన్ని సుప్రీంకోర్టు ఫిబ్రవరి 15న ఇచ్చిన తీర్పులో రద్దు చేసింది. తమ ఆదేశాలను పాటించని పక్షంలో కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు ఎస్‌బిఐని హెచ్చరించింది. కోర్టు ధిక్కరణ చర్యలను తాము ప్రస్తుతానికి అమలు చేయనప్పటి తమ ఆదేశాలను అమలు చేయని పక్షంలో ఉద్దేశపూర్వకంగా పాటించలేనందుకు ఎస్‌బిఐకి చర్యలు తీసకోవలసి వస్తుందని సిజెఐ చంద్రచూఢ్ హెచ్చరించారు. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలని మాత్రమే సుప్రీంకోర్టు తన తీర్పులో ఎస్‌బిఐఇన ఆదేవించిందని ఎస్‌బిఐ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాదడి హరీష్ సాల్వేకు సిజెఐ తెలిపారు. రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్న ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాల వెల్లడిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమిటో వివరించాలని ఎస్‌బిఐని అంతకుముందు వాదనల సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కోరింది. దీనికి హరీష్ సాల్వే తన వాదన వినిపిస్తూ ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేయడానికి ముందు వీటి వివరాలను రహస్యంగా ఉంచాలని ప్రభుత్వం తమకు మొదట్లో చెప్పిందని తెలిపారు. వీటి వివరాలు వెల్లడించడానికి తమకు మరి కొంత వ్యవధి కావాలని ఆయన కోరారు. సమాచారాన్ని క్రోడీకరించడానికి తాము ప్రయత్నిస్తున్నామని, మొత్తం ప్రక్రియను తాము మార్చవలసి వస్తుందని ఆయన చెప్పారు. ఇదంతా రహస్యంగా ఉంచాలని బ్యాంకును ప్రభుత్వం ఆదేశించిందని ఆయన చెప్పారు. దీనిపై సిజెఐ స్పందిస్తూ గత 26 రోజులలో మీరు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని సాల్వేను ప్రశ్నించారు. తాము సవిరంగా అఫిడవిట్‌ను దాఖలు చేస్తామని సాల్వే తెలిపారు. ఈ వివరణపై సంతృప్తి చెందని సిజెఐ ఎస్‌బిఐ నుంచి ఇంతకన్నా ఆశించేది ఏమీ ఉండదని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల బాండ్ల కొనుగోలులో కెవైసి(నో యువర్ కస్టమర్) ప్రక్రియ ఉంటుందని, ఎన్నికల బాండ్ల కొనుగోలుదారలు వివరాలు ఇప్పటికే ఎస్‌బిఐ వద్ద ఉండి ఉంటాయని ధర్మాసనం తెలిపింది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రైట్స్ (ఎడిఆర్), సిపిఎం దాఖలు చేసిన పిటిషన్లపై ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరిస్తూ ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసింది. తక్షణమే ఎన్నికల బాండ్ల అమ్మకాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. నగదుగా మార్చుకోని ఎన్నికల బాండ్లను వెంటనే వాటి కొనుగోలుదారులకు వాపసు చేయాలని రాజకీయ పార్టీలను సుప్రీంకోర్టు ఆదేశించింది. మార్చి 6వ తేదీ నాటికి ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని, వాటిని మార్చి 13 నాటికి అన్ని వివరాల వివరాలను తన వెబ్‌సైట్‌లో ఎన్నికల కమిషన్ పొందుపరచాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో ఆదేశించింది. కాగా.. మార్చి 6 లోగా ఎన్నికల బాండ్ల వివరాలను వెల్ల డి చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయనందు కు ఎస్‌బిఐపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరు తూ ఎడిఆర్, సిపిఎం మళ్లీ పిటిషిన్లు దాఖలు చేశాయి.

నేడు కరీంనగర్‌లో బిఆర్ఎస్ కదనభేరి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కరీంనగర్ సెంట్ మెంట్ జిల్లా కేంద్రం నుండే పార్లమెంట్ తొలి ఎన్నికల శంఖారావాన్ని గులాబీ బాస్ కెసిఆర్ పూరించనున్నా రు. అందుకు మంగళవారం ఎస్ఆర్ఆర్ కళాశాల మై దానం నుంచి సాయంత్రం 4 గంటలకు పార్లమెంట్ ఎ న్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. పార్లమెంట్ పరి ధి లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి భారీ సం ఖ్యలో గులాబీ, శ్రేణులు, అభిమానులు, ప్రజలు తరలి రానున్నారు. దాదాపు లక్షకుపైగా తరలివస్తారని పార్టీ శ్రేణులు పేర్కొ న్నాయి. అందుకుగా అన్ని ఏర్పాట్లు చే శారు. కెసిఆర్ రాక సందర్భంగా కరీంనగర్ నగరమం గులాబీమయంగా మారింది. ఈ నేపథ్యంలో సోమవారం కదనభేరి బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి స్థానిక ఎంఎల్ఏ గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ ఎంఎల్‌సి నారదాస్ లక్ష్మణ్‌రావు తదితరులు పరిశీలించారు. పార్లమెంట్‌లో మళ్లీ ప్రశ్నించే గొంతు వినబడాలంటే ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి తమ బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కెసిఆర్ ప్రజలను కోరనున్నారు. నేటి బహిరంగా సభకు సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, వేములవాడ, చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కెసిఆర్ సెంటిమెంట్ జిల్లా నుండే ప్రారంభించే లోక్‌సభ ఎన్నికల కదనరంగం దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ ఉండదు

మొదటి పేజీ తరువాయి)..



అందుకే రాష్ట్రానికి తూర్పు దిక్కున ఉన్న భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గతంలో కేసీఆర్ ఇందిరమ్మ ఇళ్లు డబ్బా ఇళ్లంటూ విమర్శలు చేశారు. అన్ని హంగులతో డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని మాటలు చెప్రారు. కానీ పేదలెవరికీ ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారు. పేదలు సొంతింటి ముందు దర్జాగా నిలబడాలన్నదే మా లక్ష్యం. అందుకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించాం.." అని రేవంత్ వెల్లడించారు.

గృహ నిర్మాణశాఖను పటిష్టం చేస్తున్నాం: మంత్రులు

స్వతంత్ర భారత చరిత్రలో ఏ ప్రభుత్వం కట్టని విధంగా లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను గత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిందని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ల పేరు చెప్పి గృహ నిర్మాణ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం గృహ నిర్మాణశాఖను పటిష్టం చేస్తోందని చెప్పారు. కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌ను నిర్మించి ఈ ప్రాంతానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ఇక రాబోయే 35 రోజులు కార్యకర్తలు కష్టపడితే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తథ్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సేవకులుగా ఎంత కష్టమైనా పడేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.

సీఎం హెూదాలో యాదగిరిగుట్టకు తొలిసారి పర్యటన

మొదటి పేజీ తరువాయి)..



బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సహా వివిధ వర్గాల నేతలు విమర్శలు గుప్పించగా, కౌంటర్‌గా కాంగ్రెస్ నేతలు ఆ విమర్శలను తిప్పికొట్టారు. యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాల తొలి పూజ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందన్న విమర్శలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్పందించాయి. కాంగ్రెస్ పార్టీ బ్లడ్‌లోనే సమానత్వం ఉందని, కాంగ్రెస్ అంటేనే ఆకాశమంత సమానత్వం అని పార్టీ శ్రేణులు ట్వీట్లు చేశారు. భారత్ జోడో యాత్ర సమయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క కలిసి టిఫిన్ చేస్తున్న ఫోటోలను సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ శ్రేణులు వైరల్ చేస్తున్నారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా పార్టీ శ్రేణులు చేసిన ట్వీట్లను రీట్వీట్లు చేసింది.

మిషన్ దివ్యాస్త్ర జయప్రదం

న్యూఢిల్లీ : దేశీయంగా అభివృద్ధి చేసిన అగ్ని 5 క్షిపణి తొలి పరీక్షను భారత్ సోమవారం విజయవంతంగా నిర్వహించింది. తన 'మిషన్ దివ్యాస్త్ర' కింద 'మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీ ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్‌వి) సాంకేతికతతో ఈ ప రీక్ష నిర్వహించారు. తద్వారా అటువంటి సామర్థం ఉన్న అతికొద్ది దే శాల సరసన భారత్ చేరింది. వివిధ ప్రదేశాలలో బహుళ వార్‌హెడ్‌లను ఒకే క్షిపణితో ప్రయోగించగల సామర్థం ఎంఐఆర్‌వి సాంకేతికత వల్ల కలుగుతుందని అధికార వర్గాలు తెలియజేశాయి.విజయవంతంగా ఈ పరీక్ష నిర్వహించినందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఒ) శాస్త్రవేత్తలను ప్రధాని నరేంద్ర మోడీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. 'ఎంఐఆర్‌వి సాంకేతికతతో దేశీయంగా అభివృద్ధి చేసిన అగ్ని 5 క్షిపణి తొలి పరీక్ష మిషన్ దివ్యాస్త్రను విజయవంతం చేసిన మన డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలను చూసి గర్విస్తున్నాను' అని మోడీ 'ఎక్స్' పో స్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పరీక్ష జయప్రదం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ, మరింతగా భౌగోళిక, వ్యూహాత్మక పాత్ర, సామర్థాల దిశగా భారత్ పయనంలో ఇది 'ఎంతో ముఖ్యమైన మైలురాయి' అని అభివర్ణించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066